17-07-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 54 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## మరణించినప్పటికీ చలామణిలో ఆధార్ కార్డులు

■ ఆర్టీఐ రిపోర్ట్‌లో వెల్లడి




✍ జయభేరి, న్యూ డిల్లీ, జూలై 16 :

దేశంలో గత 14 సంవత్సరాల్లో సుమారు 11.7 కోట్ల మంది మరణించినప్పటికీ ఆధార్ కార్డులను జారీ చేసే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) మాత్రం కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే డీయాక్టివేట్ చేసిందని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వెల్లడైంది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే చాలా తక్కువ.2025 జూన్ నాటికి భారతదేశంలో 142.39 కోట్ల ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇక ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల ప్రకారం.. ఏప్రిల్ 2025 నాటికి దేశ మొత్తం జనాభా 146.39 కోట్లుగా ఉంది. అయితే, 20072019 మధ్య ఏడాదికి సగటున 83.5 లక్షల మరణాలు నమోదయ్యాయి. ఈ లెక్కన గత 14 సంవత్సరాల్లో 11.69 కోట్ల మంది మరణించి ఉండొచ్చు. అయినప్పటికీ ఉడాయ్ (UIDAI) ఈ 14 ఏళ్లలో కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే మరణాల ఆధారంగా డీయాక్టివేట్ చేసింది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే 10 శాతం మాత్రంగానే ఉంది. అయితే, ఈ ప్రక్రియ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా జరుగుతుందని సమాచార హక్కు చట్టం ద్వారా ఉడాయ్ వెల్లడించింది. 2024 డిసెంబర్ 31 నాటికి మరణాల ఆధారంగా మొత్తం 1.15 కోట్ల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ చేసినట్లు ఉడాయ్ తెలిపింది.

## పల్లెల్లో సాగునీళ్లు లేవు.. పట్నంలో తాగునీళ్లు లేవు

■ కేటీఆర్



✍ జయభేరి, హైదరాబాద్, జూలై 16:

అటు పల్లెల్లో.. ఇటు పట్నంలో మొదలైన సాగు, తాగునీటి కష్టాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పల్లెల్లో సాగునీళ్లు లేవు.. పట్నంలో తాగునీళ్లు లేవు అని కేటీఆర్ విమర్శించారు. నాడు ఇంటింటికీ నల్లా నీళ్లునేడు సాగు, తాగునీళ్లు లేక జనం కన్నీళ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి నదుల నిండా నీళ్లు పారుతున్న, వాటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ సర్కార్ కక్షగట్టిందని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం గేట్లు తెరిచిపెట్టారు, పాలమూరు రంగారెడ్డి పనులు పడావు పెట్టారు అని ధ్వజమెత్తారు. సర్కారు మోసానికి సాక్ష్యంగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయన్నారు. బోర్లు అడుగంటి పోయాయని, పొలాలు పడావున పడ్డాయన్నారు.వ్యవసాయానికే కాదు .. వ్యక్తిగత అవసరాలకు నీళ్లు లేని దుస్థితి ఏర్పడిందన్నారు. సాగునీళ్లను వదిలిపెట్టి తాగునీళ్లకూ ప్రభుత్వం బలిపెడుతుందన్నారు. రెండు రోజులు ఎదురుచూసినా రాని ట్యాంకర్లు. ఎన్ని సార్లు ఫోన్లు చేసినా స్పందించని అధికారులు. సర్కారు నిర్వహణ లోపంతో రోజుకు ఏకంగా ఎనిమిది వేల ట్యాంకర్ల డిమాండ్. పాలన చేతగాక వ్యవస్థలు పతనమవుతున్నాయి. నీళ్లు కొనలేక, పాట్లు పడలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ పాపం ప్రజలకు శాపంగా మారిందన్నారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## నిర్మాణాల్లో కనిపించని నాణ్యత



2 లో

# జల వివాదాలపై నిపుణుల కమిటీ

## ఢిల్లీలో అత్యున్నత సమావేశం

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో.. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చర్చలు జరిగాయి. దాదాపుగా గంటన్నర పాటు జరిగిన సమావేశంలో.. ఇరు రాష్ట్రాలు కొన్ని అంశాలను ప్రస్తావించాయి. ఈ క్రమంలో జల వివాదాల పరిష్కారానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నిపుణుల కమిటీ ఇచ్చే నివేదికను బట్టి నిర్ణయం తీసుకుంటారని మంత్రి నిమ్మల తెలిపారు.

✍ జయభేరి, న్యూఢిల్లీ, జూలై 16 :

మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలిఏపీ ప్రభుత్వం బనకచర్ల అంశం ఒక్కటే చర్చిస్తే సరిపోతుందని ప్రతిపాదించింది. అయితే రెండు రాష్ట్రాలు ప్రతిపాదించిన అంశాలపై లోతుగా చర్చించలేదు. నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయించారు. అలాగే కృష్ణా యాజమాన్య నదీ బోర్డు ఏపీలో.. జీఆర్ఎంబీ తెలంగాణలో ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని అనుకున్నారు. నిపుణుల కమిటీని సోమవారంలోపు ఏర్పాటు చేయనున్నారు.

**ముందుగానే అధికారుల సమావేశాలు**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం అయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందే రెండు రాష్ట్రాలు..

# మరో 2వేల మందికి ఇళ్లపట్టాలు

- మంగళగిరిలో ఇల్లులేని పేదలకు టిడ్కోఇళ్ల కు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్ తోపాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్ సమీక్ష




✍ జయభేరి, మంగళగిరి:

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేలమంది ఆగస్టునెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో 3వేలమందికి సుమారు వెయ్యికోట్ల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో ...మిగతాది 2 లో

# దళిత బంధు నిలిపివేతపై ఆగ్రహం



■ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు కేటీఆర్ హామీ

✍ జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ భవన్‌లో జరిగిన దళితబంధు సాధన సమితి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. దళితబంధు సాధన సమితి ఈరోజు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు లబ్ధిదారులకు కావాలనే నిధులు అందకుండా ఆపివేస్తుందని, ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ దళితబంధు సాధన సమితిని ఉద్దేశించి మాట్లాడారు.ఈరోజు దళితబంధు సాధన సమితి నేతలు, దళితబంధు రాక ఇబ్బందులు పడుతున్న పలువురు దళితులతో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రతి ఒక్క దళిత బిడ్డకు బంధు వెంటనే ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దళితబంధుపై పెట్టిన ఫ్రీజింగ్‌ను వెంటనే తొలగించి, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా 12 లక్షల రూపాయల దళితబంధు ప్రారంభించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి పార్టీ తరపున లేఖ రాయనున్నట్లు తెలిపారు. ...మిగతాది 2 లో

# రైతన్నలకు గుడ్ న్యూస్

## పీఎం ధన్ ధాన్య యోజనకు మోదీ కేబినెట్ ఆమోదం



✍ జయభేరి, న్యూ డిల్లీ, జూలై 16 :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం ధన్ ధాన్య యోజనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా 100 వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 2025, 26 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా పీఎం ధన్ ధాన్య యోజన పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారు. గ్రీన్ ఎనర్జీ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. NTPC గ్రీన్ ఎనర్జీలో రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు నిర్ణయంచింది కేంద్ర కేబినెట్.. అలాగే, రోదసిలో 18 రోజులు గడిపి, అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగివచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను ...మిగతాది 2 లో

# బెంగాల్ లో మమత నిరసన



✍ జయభేరి, కోల్ కత్తా, జూలై 16:

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే వారిని వేధిస్తున్నారని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్షంలో సైతం నిరసన మార్చ్ నిర్వహించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బెంగాలీ వలసదారులను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. బెంగాల్ భారతదేశ స్వేచ్ఛ కోసం పోరాడిందని ఆమె అన్నారు. బెంగాలీలను వేధిస్తున్నందుకు బీజేపీ సిగ్గుపడాలని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు."అసలు బీజేపీ ఏమనుకుంటోంది? బెంగాలీలను బాధపెడతారా? వారిని రోహింగ్యాలు అని పిలుస్తున్నారు. రోహింగ్యాలు ఇక్కడ కాదు, మయన్మార్‌లో ఉన్నారు. 22 లక్షల మంది పేద వలస కార్మికులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారు స్వదేశానికి తిరిగి రావాలని నేను వారిని విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఇక్కడ సురక్షితంగా ఉంటారు. బీజేపీ బెంగాలీ మాట్లాడే వారిని నిర్బంధ శిబిరాలకు పంపుతోంది. పశ్చిమ బెంగాల్ భారతదేశంలో లేదా?" అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. బెంగాలీల త్యాగం, స్వాతంత్ర్య సమరయోధులను బీజేపీ మరచిపోయిందా అని ఆమె నిలదీశారు.

# రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో

■ ఎమ్మెల్సీ కవిత



✍ జయభేరి, హైదరాబాద్ :

బంజారాహిల్స్ లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. ఆ 25 వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని అన్నారు.సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి.. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## జల వివాదాలపై నిపుణు కమిటీ

తమ ఎజెండాను కేంద్రానికి పంపించాయి. రెండు రాష్ట్రాల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కారణమైన బనకచర్ల ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టుల అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఐదు రోజుల క్రితమే ఈ సమావేశం జరగాల్సి ఉంది కానీ ముఖ్యమంత్రుల నుంచి ఆమోదం రావడం ఆలస్యం కావడంతో బుధవారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జలాలపై సమస్యలు ఏర్పడినప్పుడు ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చలు జరపాల్సి ఉంది. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా ఉంటారు. ఇలాంటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో గతంలో రెండుసార్లు జరిగింది. ఇది మూడో సారి. బనకచర్ల ఇరు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు పెంచుతున్న వేళ కేంద్రం చొరవ తీసుకొని అపెక్స్ కౌన్సిల్ భేటీ ఏర్పాటు చేసింది. బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పలు మార్లు కేంద్రమంత్రులతో సమావేశమై ఆ ప్రాజెక్టు తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్టు వల్ల ఎలాంటి నష్టం వాటిల్లుతుందో పలుమార్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏపీ ప్రభుత్వం ఇచ్చింది. బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ఉండకూడదని చర్చ అవసరం లేదని తెలంగాణ అంటోంది. ఈ మేరకు కేంద్రానికి లేఖ కూడా రాసింది. కేవలం కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టుల అజెండాగా మాత్రమే మీటింగ్ జరగాలని స్పష్టం చేసింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా ఇవ్వడంతోపాటు ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. వీటిని అజెండాలో పెట్టాలని సూచిస్తోంది. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుందని చట్టాలు, తీర్పుల ఉల్లంఘన కు అవకాశం ఇచ్చినట్లవుతుందని తెలంగాణ వాదన.

ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమావేశమయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ భేటీకి ఇరు రాష్ట్రాల జల వనరుల శాఖ మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ మాత్రం బనకచర్ల ఒక్క అంశంపైనే చర్చకు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కారణంగా ఎవరి ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితి లేదని చెబుతోంది. ఇది కేవలం వరద జలాలను తరలించేందుకు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మాత్రమేనని చెబుతోంది. గతంలో తెలంగాణ సీఎంగా ఉన్న టైంలో కేసీఆర్ చేసిన స్పీచ్‌లను కూడా సాక్ష్యాలుగా చూపిస్తోంది ఏపీ ప్రభుత్వం. అప్పట్లో అంగీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఇప్పుడు వద్దని అంటున్నారని విమర్శిస్తోంది. అందుకే ఇవాళ్టి అజెండాలో ఆ ప్రాజెక్టు ఉంటేనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని అనుమతులు రావడం సులభతరం అవుతుందని ఏపీ ప్రభుత్వం పట్టుబడుతోంది. ఈ సమావేశం ఎలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండదని చర్చలకు ఓ రూట్ మ్యాప్ గా ఎక్కువగా మంది భావిస్తున్నారు.

**తెలంగాణ మొత్తం13 అంశాలను ఎజెండా**

1. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి
2. శ్రీశైలం నుంచి వేరే బేసిన్ కి ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి
3. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణ ట్రిబ్యునల్ లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి.
4. కృష్ణానది జలాలను వేరే బేసిన్ కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. కృష్ణా జలాలను అక్రమంగా తరలింపు ను అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ ఒప్పుకోవాలి
5. తుంగభద్ర బోర్డు నీటి తరలింపు పై చర్చించాలి.
6. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఆ మేరకు పునరుద్ధరణ జరపాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి.
7. శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపును నియంత్రించాలి.
8. శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా, వెలిగొండ, గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి
9. శ్రీశైలం డ్యాం సేఫ్టీ కి తగిన చర్యలు తీసుకోవాలి
10. శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది దీనిని అడ్డుకోవాలి.
11. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరి కి గోదావరి జలాల తరలింపుకు మేము సిద్ధం. అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి.
12. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి
13. ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబిపి కింద నిధులు ఇవ్వాలి.

## మరో 2వేల మందికి ఇళ్లపట్టాలు

సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటిఎంసి పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సిఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి**

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయండి. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్నిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయండి. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరుశాతం వీధిలైట్లుపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటిఎంసి ఎస్ఇ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు గుడ్ న్యూస్

అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కాగా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ప్రతి రాష్ట్రంలో ఓ జిల్లాను పీఎం ధన్‌ధాన్య యోజన కింద వ్యవసాయ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల ఏర్పాటు - మౌలిక సదుపాయాల కల్పన, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రూపొందించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం, రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తించనున్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ధన్‌ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫామెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షణ జరగనుంది. దీని ద్వారా ఏటా 1.7కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొంటున్నారు.

# నిర్మాణాల్లో కనిపించని నాణ్యత

**భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మనం గొప్పగా చెప్పుకొంటున్నాం. కొత్త రహదారులు, ఆకాశాన్ని తాకే భవంతులు, ఆధునిక వంతెనలతో దేశ ముఖచిత్రం మారిపోతున్నదని సంబురపడుతున్నాం. కానీ, వేగవంతమైన ప్రగతి వెనక, నాణ్యత లేని నిర్మాణాలు, నిర్వహణకు నోచుకోని వంతెనలు, రోడ్లు నిశ్శబ్దంగా ప్రజల ప్రాణాలను బలి గొంటున్నాయి. తాజాగా గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై పాత వంతెన ఉన్నట్టుండి కుప్పకూలింది.వంతెనపై వెళ్తున్న వాహనాలు అమాంతం నదిలో పడ్డాయి. గతంలో తెలంగాణలో నిర్మాణ దశలో ఉన్న మానేరు వంతెన, శతాబ్దాల చరిత ఉన్న వేములవాడ వంతెన కూలాయి.**



ఈ ఘటనలు నిజానికి చేదు అనుభవాలు. వంతెనలపై మృత్యువీచికలు ఇంకెన్నాళ్లు? ఇటీవల వడోదరలో కూలిన వంతెన దాదాపు నాలుగు దశాబ్దాల పాతది. ఇలాంటి వంతెనలు వాటి జీవితకాలం ముగిసిన తర్వాత, సరైన నిర్వహణ లేకపోతే కూలిపోవడం సహజం.ప్రభుత్వాలు అలాంటి వంతెనల నుంచి ప్రజల ప్రాణాలను ఎలా కాపాడతాయనేదే ప్రశ్న. దేశంలో వంతెనలు కూలడం లేదా పాడవటానికి అనేక కారణాలున్నాయి. వాటిలో ప్రధానమైనది నిర్వహణ లోపం. రెండోది వాటి నిర్వహణకు ప్రభుత్వాలు తగిన నిధులు కేటా యించకపోవడం. మూడోది వంతెనల పటుత్వాన్ని చెక్ చేయాల్సిన ఇంజినీర్లు మిన్నకుండటం. వాస్తవానికి పాత వంతెనలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయా ల్సి ఉంటుంది.లేకపోతే మొత్తం వంతెన బలహీనపడుతుంది. వంతెనలు కూలడానికి మరో ప్రధాన కారణం.. నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టడం. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలను పాటించకపోవడం, తక్కువ నాణ్యత గల పదార్థాలను ఉపయోగించడం వంటివి వంతెనల జీవితకాలాన్ని తగ్గిస్తాయి. వంతెనలపై ప్రతిరోజూ వందలాది వాహనాలు వెళ్తాయి. రాష్ట్రాలను, జిల్లాలను కలిపే వంతెనలపై అధిక లోడ్‌తో వెళ్లే వాహనాలు ఎక్కువగా ఉంటాయి.వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వాలు వంతెనలు నిర్మాణం చేపడితే బాగుంటుంది.

కొన్నిసార్లు ఆ వంతెనలపై వాటి సామర్థ్యానికి మించి లోడ్ తీసుకెళ్లే వాహనాలు కూడా ప్రయాణిస్తాయి. వాటి రాకపోకలను నియంత్రించే సరైన వ్యవస్థ లేకపోవడమూ ప్రమాదాలకు కారణం. అలాగే ఎడతెరిపి లేకుండా కురిసే భారీ వర్షాలు, వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు వంతెనలు కూలడానికి కారణం. 2011లో బీహార్‌లోని కోసీ నదిపై ఉన్న ఒక పాత వంతెన కూలింది. 2012లో పశ్చి మ బెంగాల్‌లోని ఒక వంతెన కూలి కొందరి ప్రాణాలను బలితీసుకున్నది. 2016లో మహారాష్ట్రలోని మహడ్ వద్ద సావిత్రి నదిపై పాత వంతెన కూలిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రమాదంలో పలువురు మృతిచెందారు. 2017లో ముంబైలో అంధేరీ రైల్వే స్టేషన్ సమీపంలోని పాదచారుల వంతెన కూలి పలువురు గాయపడ్డారు. 2018లో పశ్చి మ బెంగాల్‌లోని మజెరత్ వంతెన కూలి ముగ్గురు మరణించారు.

2019లో బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లోని గండక్ నదిపై నిర్మించి వంతెన కూలింది. 2022లో గుజరాత్‌లోని మోర్బీ వంతెన కూలి వంద మందికి పైగా మరణించారు. ఇది ఆ రాష్ట్రంలోనే పాత వంతెన. నిర్వహణ లోపం సరిగా లేకపోవడం వల్లనే ప్రమాదం సంభవించింది.2023లో బీహార్‌లో సుల్తాన్‌గంజ్ అగువానీ ఘాట్ వంతెన కూలిపోయిన ఘటన నిర్మాణంలో ఉన్న వంతెనల నాణ్యతపై ప్రశ్నలను లేవనెత్తిం ది. ఈ ప్రమాదాలన్నీ కలిపి మృతుల సంఖ్య కచ్చితంగా వేలల్లో ఉంటుందని అంచనా. కానీ, ఆయా ప్రభుత్వాలు ప్రమాదాల తీవ్రతను, మృతుల సంఖ్యను కచ్చితంగా చెప్పిన దాఖలా లేదు.తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతం కొన్ని వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నా యి. పెద్ద ఎత్తున వంతెనలు కూలిపోయిన సంఘటనలు తక్కువగా ఉన్నప్పటికీ, చిన్నపాటి నష్టాలు, మరమ్మతులు అవసరమైన వంతెనలు అనేకం ఉన్నాయి. తెలంగాణ లో ఇటీవల కాలంలో రెండు వంతెన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఒకటి.. 2024 ఏప్రిల్‌లో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం వద్ద మానేరు వాగుపై నిర్మాణ దశలో ఉన్న వంతెన కూలిన ఘటన.ప్రమాదంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట నిచ్చే అంశం. రూ.49 కోట్ల అంచనాతో 2016లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పను లు ఎనిమిదేండ్లు గడిచినా పూర్తి కాలేదు.

కాంట్రాక్టర్ నాణ్యాత ప్రమాణాలు పాటించకపోవడం, అధికారులు నాణ్య తాపరమైన అంశాలను పెద్దగా తనిఖీ చేయకపోవడంతోనే ప్రమాదం జరిగిందనేది సుస్పష్టం.ఆ తర్వాత 2023 సెప్టెం బర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రము ఖ పుణ్యక్షేత్రం వేములవాడలో శతాబ్దాల నాటి ఒక కమాన్ బ్రిడ్జి కూలింది. ఘటన లో పది మందికి పైగా స్థానికులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి ఇప్పటికీ కేవలం మంచానికే పరిమితమై ఉన్న పరిస్థితి. వంతెన కూలిన సమయంలో దానిపై నుంచి వెళ్తున్న ఓ లారీ కూరగాయల మార్కెట్‌లోకి దూసుకెళ్లడంతో నష్ట తీవ్రత పెరిగింది.ఈ వంతెన వంద సంవత్సరాలకు పైగా పాతదని, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే కూలిపోయిందని స్థానికులు నాడు ఆందోళన చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా అనేక పాత వంతెనలు ఉన్నాయి. ముఖ్యంగా తీరప్రాంతంలో, నదులపై ఉన్న వంతెనలు తుఫానులు, వరదల కారణంగా బీటలు వారుతున్నాయి.గతంలో ప్రకాశం బ్యారేజీ ప్రాంతంలో ప్రభుత్వాలు అనేక మరమ్మతులు చేపట్టాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున వంతెనలు కూలి భారీ ప్రాణనష్టం జరిగిన సంఘటనలు పెద్దగా నమోదు కానప్పటికీ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే మున్ముందు మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.వంతెన ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిథిలావస్థలో ఉన్న పాత వంతెనలను కూల్చివేయాలి. కొత్తగా వంతెనల పటిష్టతపై ఎప్పటికప్పు డు తనిఖీలు చేయాలి. అందుకు పురాతన పద్ధతులు కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.

శిథిలావస్థకు చేరిన వంతెనలను గుర్తించి, వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలి.ఆ వైపు వాహనాలను మరో వైపునకు మళ్లించాలి. అలాగే ప్రభుత్వాలు కేవలం వంతెనలు నిర్మించాం.. ఇక మా పని అయిపోయింద ని చేతులు దులిపేసుకోకుండా.. నిర్వహణకు కూడా తగినన్ని నిధులు కేటాయిం చాలి. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించేలా చూడాలి. నిఘా వ్యవస్థ ను పటిష్టం చేయాలి. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలినాసిరకం పను లు చేసే కాంట్రాక్ట్ కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి. నిర్మాణ రంగంలో అవినీతిని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. పారదర్శకతను పెంచాలి. బాధ్యులను కఠినంగా శిక్షించాలి. అంతేకాకుండా, ఏదైనా వంతెన ప్రమాదకరంగా కనిపిస్తే, ప్రజలు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వంతెనల పర్యవేక్షణకు డ్రోన్లు, సెన్సార్లను ఉపయోగించాలి గుజరాత్‌లోని వడోదర వంతెన ప్రమాదం, మోర్బీ ఘటన, అలాగే తెలంగాణలోని మానేరు, వేములవాడ వంతెన ప్రమాదాలు భారతదేశ మౌలిక సదుపాయాల భద్రతకు ఒక హెచ్చరిక. మానవ ప్రాణాలు అత్యంత విలువైనవి. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, అధికారులపై ఉంది. ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించడంతో సరిపెట్టుకోకుండా, ప్రమాదానికి గల కారణాలు గుర్తించాలి. భవిష్యత్తులో ప్రమాదాలకు తావు లేకుండా చూడాలి. లేదంటే అవి ప్రాణాలు తీసే నిర్మాణాలవుతాయా...

## రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో

ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి.. అది కేంద్రం పరిధిలో ఉంటుంది.. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నది.. గవర్నర్ గారు కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదమున్నది.. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతాం.. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వం ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోంది.. వెంటనే రూ.8 వేల కోట్ల ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు.


## దళిత బంధు నిలిపివేతపై ఆగ్రహం

కేవలం ఓట్ల కోసం, సీట్ల కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం దళితబంధు కాదని, దళిత జీవితాల్లో సంపూర్ణ సమగ్ర మార్పులకు తీసుకురావడం కోసం చేపట్టిన కార్యక్రమమని కేటీఆర్ అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన 10 లక్షలకు అదనంగా మరో రెండు లక్షలు కలిపి 12 లక్షలు ఇస్తామని చెప్పి దళితుల ఓట్లు వేయించుకొని వారిని ప్రస్తుతం మోసం చేస్తోందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గతంలో దళితబంధు ఏర్పాటుచేసినప్పుడు "కేవలం ఓట్ల కోసం చేసిన కార్యక్రమం"గా మాట్లాడారని, అయితే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 40 సంవత్సరాల క్రితం సిద్ధిపేట ఎమ్మెల్యేగా దళితుల జీవితాల్లో ఎదురైన సమస్యలను అధ్యయనం చేసేందుకు దళిత చైతన్య జ్యోతి పేరుతో చేపట్టిన కార్యక్రమం స్ఫూర్తిగా దళితుల జీవితాల్లో మార్పులు తీసుకురావడం కోసం ఈ గొప్ప కార్యక్రమం చేపట్టారని తెలిపారు. దేశ చరిత్రలో దళితబంధు, రైతుబంధు వంటి కార్యక్రమాలను దమ్మున్న నాయకులు, కేసీఆర్ వంటి నాయకులు మాత్రమే చేయగలరని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన రోజు నుంచీ దళితుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కల్యాణ లక్ష్మి, గురుకులాలు, దళితబంధు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు.

## నిరుద్యోగులకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్..

- వచ్చే ఏడాదిలోపు ఏకంగా లక్ష ఉద్యోగాలు భర్తీ!

జయభేరి, సూర్యాపేట, జులై 17:



తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తద్వారా లక్ష మంది నిరుద్యోగుల కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేలా ఉజ్వల భవిష్యత్తును అందిస్తామని ప్రకటించారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెట్టారు అని అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 60 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందించినట్లు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేసుకునేలోగా రాష్ట్రంలో మొత్తం లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఈ వేదికపై నుంచి మాటిస్తున్నానంటూ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**జులై 24 నుంచి ఎస్ఎస్‌సీ సెలక్షన్ పోస్ట్ ఫేజ్-XIII పరీక్షలు.. త్వరలో అడ్మిట్ కార్డులు విడుదల**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ విభాగాలు, శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీరికి స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సెలక్షన్ పోస్ట్ ఫేజ్ XIII పరీక్షలు జులై 24 నుంచి నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను కమిషన్ విడుదల చేసింది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను కూడా విడుదల చేయనుంది. కాగా జులై 24, 25, 26, 28, 29, 30, 31, ఆగస్టు 1వ తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. దివ్యాంగ అభ్యర్థులు స్వంతంగా స్క్రైబ్ అభ్యర్థులను ఎంపిక చేసుకోవచ్చు. వారి వివరాలను జులై 20వ తేదీలోపు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డ్, స్క్రైబ్ ఎంట్రీ పాస్ పరీక్ష తేదీకి 4 రోజుల ముందు జారీ చేస్తారు. ఈ నోటిఫికేషన్ కింద అప్పర్ డివిజన్ క్లర్క్, డిప్యూటీ రేంజర్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ప్రోగ్రామర్, ఫీల్డ్‌మ్యాన్, సీనియర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, లాబొరేటరీ అసిస్టెంట్ తదితర 2,423 పోస్టులను కమిషన్ భర్తీ చేయనుంది.

# వడివడిగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన!

జయభేరి, హైదరాబాద్, జూలై 16:

ఈ ఏడాది దసరా నాటికి ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కొందరు అధికారులతో కలిసి బుధవారం నాడు ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపరిశీలించారు. చాలా కాలం కింటే ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమైనా వాటిపై పురోగతి లేదన్నారు. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కారిడార్ పనులను పరిశీలించిన సందర్భంగా మంత్రి ఈ ప్రకటన చేశారు. హైదరాబాద్ నగర వాహనదారులకు శుభవార్త. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు మంత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి కారిడార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని.. అయితే ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యానికి ఎవ్వరినీ వ్యక్తిగతంగా బాధ్యులుగా నిలబెట్టాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదారులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ఎలివేటెడ్ కారిడార్ రూపుదిద్దుకుంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. దీని అంచనా వ్యయం రూ. 626.76 కోట్లు కాగా.. భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. భూసేకరణకి రూ. 330 కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నిర్మాణానికి ఎదురైన సవాళ్లు ఈ ప్రాజెక్టు 2017లో ప్రారంభమైనా, అనేక సాంకేతిక, పరిపాలనా కారణాలతో పనులు నెమ్మదించాయి. మొదట ప్రాజెక్టును చేపట్టిన గాయత్రీ సంస్థ వెనక్కు తగ్గడంతో జాప్యం ప్రారంభమైంది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు మొదలైనవి) వంటి సమస్యలు నిర్మాణాన్ని నిలిపివేశాయి.ఈ ఆలస్యాల కారణంగా రోజూ ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూ, ప్రజలు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ తీవ్ర అసౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఈ కారిడార్ పూర్తి అయితే హైదరాబాద్ తూర్పు ప్రాంత ప్రజలకు పెద్దగా ఉపశమనం లభిస్తుంది. జాతీయ రహదారి 163 (NH 163) మీద రాకపోకలు సులభతరం అవుతాయి. ఔట్ ఘట్, యాదాద్రి, వరంగల్ దిశగా ప్రయాణించే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఇది పూర్తి అయిన తర్వాత నగర రహదారి మౌలిక సదుపాయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది.ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2017లో ప్రారంభం కాగా, చాలా కాలం కిందటే వాటి పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనులు మధ్యలోనే పనులు ఆపేయడంతో ప్రాజెక్టు పూర్తి కాలేదు. దాంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు చాలా కాలం నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా గుంతల రోడ్డు వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల కండీషన్ దెబ్బతింటుందని వాహనదారులు చెబుతున్నారు.ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ పనులను మేడిపల్లి వద్ద పరిశీలించాను.



# పెన్షనర్స్ భవన మొదటి అంతస్తూ నిర్మాణమునకు విరాళం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సేవా సదనం మొదటి అంతస్తు నిర్మాణం జరుగుతున్న సందర్భంగా సంఘ సీనియర్ సభ్యులు కుంభం ముత్యపురెడ్డి రిటైర్డ్ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ కొండమల్లేపల్లి ఈ రోజు జరిగిన సమావేశమునకు హాజరై భవన నిర్మాణమును పరిశీలన చేసి సంతోషంతో తన వంతు సహాయంగా రూ. 10,000 అధ్యక్షులు, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళిలకు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం భాద్యుల సేవలను వెలకట్టలేము, సంఘ సభ్యులకు హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లులు, కంటివైద్య శిబిరాలు, లైఫ్ సర్టిఫికెట్స్, బ్యాంక్ లోన్స్ అన్ని రకాలుగా సేవలు అందజేస్తున్నారు. మీ సేవలు అమూల్యము అన్నారు. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ మా సభ్యుల సహకారముతో సేవాభవనం పూర్తిచేయడం, అందుకు ఆర్థికముగా సహకరిస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం కార్యవర్గం సభ్యులు, పెన్షనర్ మిత్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని మృతి

- విద్యార్థి సంఘాల ధర్నా

జయభేరి, సూర్యాపేట

నడిగూడెం లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని (తనుజా మహాలక్ష్మి) అనుమానాస్పద మృతిచెందడం విద్యార్థి సంఘాల అదోళనకు దారి తీసింది. ఆత్మహత్యా కాదు. హత్యేనని విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అంటున్నారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటుంటే పాఠశాల సిబ్బంది లేరాఅని పేరెంట్స్ ప్రశ్నిస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు కారకులు ఎవరు..? ప్రేమ వ్యవహారమా..? లేక టీచర్ల ఒత్తిడా..! విద్యార్థిని రాసుకున్న డైరీలో అసలు ఏముంది..? ఎలాంటి విచారణ లేకుండా.. కుటుంబ కలహాలు అని తేల్చి చెప్పిన డీఈఓ అశోక్ కుమార్ పై కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్

- చిల్కానగర్ డివిజన్లో 59 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల

జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్ లో వివిధ కాలనీలో, బస్తీలలో సుమారు 59 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. GHMC డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో మరియు బస్తీలలో శివరేజ్



కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలికానగర్ డివిజన్ ప్రజల తరపున మరియు మా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని కొనియాడారు. శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల, స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కాలనీల వివరాలు. బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ, కుమ్మరి కుంట. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిధులు విడుదలై కార్యరూపం దాల్చే వరకు ఉద్యమం

జయభేరి, యాదాద్రి భువనగిరి :

ఘట్‌కేసర్ - యాదాద్రి ఎంఎంఎంటీఎస్ ప్రాజెక్టు పునరుద్ధరణకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి డా. రేఖా బోయలపల్లి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. ఒక ప్రాజెక్టు ఆమోదం పొందిన దశ నుండి నిధులు విడుదలై కార్యరూపం దాల్చే వరకు జరిగే ఉద్యమం వెనుక ఉండేది నిజమైన నాయకత్వం. ఘట్‌కేసర్ - యాదాద్రి మధ్య 33 కిలోమీటర్ల ఎంఎంఎంటీఎస్ రైలు ప్రాజెక్టు పునరుద్ధరణకు కేంద్రం నుండి ₹100 కోట్లు మంజూరైన సందర్భంలో, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అచంచలమైన కృషిని మేము గర్వంతో ప్రశంసిస్తున్నాం. ఈ ప్రాజెక్టు 2016లోనే ఆమోదం పొందినప్పటికీ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అమలవకుండా మిగిలిపోయింది.

కానీ చామల కిరణ్ పార్లమెంట్‌లో జీరో అవర్ లో ఈ అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మరోసారి ప్రాజెక్టుకు ప్రాధాన్యత తీసుకొచ్చారు. అదే ఫలితంగా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును పూర్తి నిధులతో చేపట్టి, మొదటి దశగా ₹100 కోట్లు కేటాయించడం ఒక చారిత్రాత్మక విజయం. ఈ ప్రాజెక్టు ఇప్పటిదాకా జాప్యం చెంది ఉండటం వెనుక రాష్ట్ర ప్రభుత్వ





వైఫల్యం ఉన్నా...కేంద్రం నిఖార్సైన సహకారం, ఎంపీ కృషి వల్ల ప్రజలకు ఊరట లభించింది. ఇది మాటల నాయకత్వం కాదు... మార్పు కోసం నిత్యం కృషిచేసే నాయకత్వం తో సాధ్యం అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిరూపించారు నాయకత్వం అనేది హోదా కోసం కాదు... ప్రజల సేవ కోసం! ఈ ప్రాజెక్టు భవిష్యత్ తరాల కోసం ఉపయోగపడే ఒక శాశ్వత వనరుగా మారుతుంది. ఈ విజయం భువనగిరి ప్రజల గర్వకారణం. చామాల గారిని ఓటుతో గెలిపించిన ప్రజలకు ఇది న్యాయం చేసిన రోజుగా నిలిచిపోతుంది.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

జయభేరి, తుర్కపల్లి, జూలై 16 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో మంజూరైన 60,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బిల్యా నాయక్ తండాకు చెందిన భూక్య రమేష్ కు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొంది కోరుకున్న బాధిత కుటుంబానికి ఆర్టిఐ కమీషనర్ సహకారంతో చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీను, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# ఆరవ రోజు కొనసాగుతున్న గంధమల్ల రిజర్వాయర్ సర్వే పనులు



జయభేరి, తుర్కపల్లి, జూలై 16 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆదివారం రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ కవిత, డి ఈరూపులా, ఏ ఈ ఈ లు అంజి మున్నీసా, అంబికా, లావణ్య, మధునాథ్, సర్వేయర్లు దేవా నాయక్, కనకయ్య, శ్రీనివాస్, కాంట్రాక్టర్ గణేష్, ఆర్ ఐ జహంగీర్, ఎస్సై తక్యుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక



జయభేరి, దేవరకొండ :

సమాజానికి విశిష్టమైన సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర మాజీ కార్యదర్శి, స్నేహశీలి, మృదు స్వభావి అందరి మన్ననలు పొందిన యువకులు,కూరేళ్ళ కృష్ణమాచారి దేవరకొండ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కృష్ణమాచారి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలగా లయన్స్ క్లబ్, స్వర్ణకారుల సంఘం,బీసీ సంఘం లో అనేక రకాల పదవులలో ఉన్నానని, ఈ పదవితో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప అవకాశాన్ని ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో సహస్ర క్లబ్ నూతన ప్రమాణ స్వీకార మహోత్సవం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని మీనాక్షి ప్లాజా పి పి ఆర్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో సహస్ర క్లబ్ నూతన ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సిరందాసు భాగ్యలక్ష్మి,కార్యదర్శి మిర్యాల మధుబాల, కోశాధికారి తిప్పర్తి రేఖా రెడ్డి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ పి ఎం జె ఎఫ్ లయన్ మోహన్ రావు తీగల, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పిఎంజెఎఫ్ లయన్ కోడె సతీష్ కుమార్, ఇండక్షన్ ఆఫీసర్ పిఎంజెఎఫ్ లయన్ మురళీధర్ రెడ్డి, ఎం జె ఎఫ్ లయన్ రామకృష్ణ చిలుకూరి, ఎం జె ఎఫ్ లయన్ కొండపల్లి రేణుక, ఎంజెఎఫ్ లయన్ అశోక్ రెడ్డి, ఎం జె ఎఫ్ లయన్ రవీందర్ రావు, లయన్ పెద్దలు జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం జరిపించారు. ఈ కార్యక్రమంలో సహస్ర మాజీ అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి మాట్లాడుతూ గత సంవత్సరం వారు చేసిన సేవలు ఆ క్లబ్బుకు సంబంధించిన రిపోర్టుని పెద్దలకి చదివి వినిపించి వారు ఈ కార్యక్రమంలో సహస్ర చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, పాస్ట్ ట్రెజరర్ మిరియాల మధుబాల, మోర శ్రీదేవి, చిరుపల్లి జయలక్ష్మి, గాజుల ఉషారాణి, సముద్రాల వనజ, వనం యాదమ్మ, ఏంజెఎఫ్ గాజుల రాజేష్, జెడ్ సి వనం శ్రీనివాస్,అదేవిధంగా నూతన సభ్యులుగా నియమితులైన వారు వనం నాగలక్ష్మి, శ్వేత మిత్ర సభ్యులు, మెయిన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో వైజాగ్ కాలని గ్రామానికి నూతన బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైజాగ్ కాలని, కంబాలపల్లి, కాచరాజు పల్లి, పెద్ద మునిగల్ , కొత్తపల్లి, నేరేడు గొమ్ము, తిమ్మాపురం గ్రామస్తులు ఆర్టీసీ బస్సును సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామన్నారు. నల్గొండ రీజినల్ మేనేజర్ జానిరెడ్డ మాట్లాడుతూ.. దేవరకొండ కి దాదాపు తొంబై సంవత్సరాల చరిత్ర ఉందని, ప్రయాణికులు ఆర్టీసీ ఆదరించాలని,రద్దీకి అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, డిపో మేనేజర్ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఏం ఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్ట్ కాలనీలో మంచినీట్టి పైప్ లైన్ పనులను పరిశీలన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో జరుగుతున్న నూతన మంచినీటి పైప్ లైన్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న వీధిలో పూర్తిస్థాయిలో పైప్ లైన్ నిర్మాణం కోసం మరొక్క 18ఫీట్ల పైప్ లైన్ ఎక్సటెన్షన్ చేయవలసిందిగా కార్పొరేటర్ కి విజ్ఞప్తి చేయడంతో, కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి పైప్ లైన్ ఎక్సటెన్షన్ కోసం చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీసంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగమయ్య నగర్ కాలనీలో టన్నెలింగ్ పనుల పరిశీలన

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆగమయ్య నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలను దృష్టిలో పెట్టుకుని, లోతట్టు ప్రాంతమైన ఈ యొక్క కాలనీలో వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం టన్నెలింగ్ (భూగర్భ మార్గంగా) పనులు విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అవతల నుండి ఇవతల వైపు వరకు చేపట్టి KLM వద్ద బాక్స్ నాలాకు సరైన లెవెల్స్ తో కలపడం జరుగుతుందని ఈ అభివృద్ధి కార్యక్రమం యొక్క పురోగతిని స్వయంగా స్థానిక కాలనీ వాసులతో కలిసి GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలంటూ సూచనలు చేశారు. ఇంజనీరింగ్ శాఖ SE అధికారి మరియు పనులు నిర్వహిస్తున్న గుత్తేదారుతో ఫోన్ లో చర్చించారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి, భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మన డివిజన్‌లో అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నానని అన్నారు. వనస్థలిపురం నుండి దాదాపు 30 కాలనీలకు సంబంధించి టన్నెలింగ్ వరుణ జలాలు నిలిచిపోవడం, రోడ్ల పై మురుగు నీరు రావడం వంటి సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, కాలనీ అధ్యక్షులు యాదయ్య,శ్రీరాములు, ఆంజనేయులు, వసుధ, సుజాత, వెంకట్రామిరెడ్డి, వెంకటచారీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2,500 కోట్ల అప్పు తీసుకున్న ప్రభుత్వం

**జయభేరి, హైదరాబాద్‌ఛ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2,500 కోట్ల అప్పు తీసుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈవేలం ద్వారా ఆ రుణాన్ని సేకరించింది. 32 ఏళ్ల కాల పరిమితి, 7.10 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోట్లు: 35 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోటు: 38 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో రూ.500 కోట్ల చొప్పున ఈ రుణాన్ని తీసుకున్నది. తెలంగాణతో కలిపి దేశంలోని 12 రాష్ట్రాలు రూ.26,900 కోట్ల మేర అప్పులు తీసుకున్నాయి.

# ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి

- నల్గొండ జిల్లా DIEO దస్రుకి జార్జిరెడ్డి PDSU వినతి పత్రం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలి.
- విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి.
- నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి
- జార్జిరెడ్డి PDSU ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బి.కళాచారి



**జయభేరి, నల్లగొండ :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జార్జి రెడ్డి పి.డి.ఎస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా (జార్జిరెడ్డి PDSU) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి PDSU నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి కళాచారి కుందారపు రాకేష్ మాటాడుతూ.. తెలంగాణలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం ఐనా కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ , కార్పోరేట్ జూనియర్ కాలేజీలు అనుమతులు లేకుండా వేరు వేరు బిల్డింగులలో క్లాసులు నిర్వహిస్తు న్నారనీ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ వసతి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. సైన్స్ కోర్సు విద్యార్థులు అవసరాలకు తగిన విధంగా ప్రాక్టికల్స్ కోసం కెమికల్స్ ను పూర్తి స్థాయిలో అదుబాటులో ఉంచాలని అన్నారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థుల విద్యా అవసరాలకి తగిన విధంగా వర్క్స షాప్స్ వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల అన్ని రకాల సమస్యలు సకాలంలో పరిష్కరించాడానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు దృష్టికేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి PDSU జిల్లా కమిటీ నాయకులు మహేష్, మధుసూదన్ రెడ్డి, కిట్టు,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో పర్యటించిన మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్‌కురుమ. మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో బుధవారం పలు గల్లీలు, బస్తీలు పర్యటిస్తూ రోడ్లపై చెత్త వేయకూడదని హెచ్చరిస్తూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవంటూ, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరికీ వస్తాయని రాని వారికి రెండో విడతలో వస్తాయని ఇళ్ళు లేని వారు ఒకే దగ్గర 5గురు లేదా 6 గురు ఒకే దగ్గర కట్టుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని 40 గజాల లోపు ఉన్న వారికి ఒకే దగ్గర మోడల్ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవచ్చని కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి తెలియజేస్తూ...
తదనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని దూధిఖాన (వ్యాక్సినేషన్) సెంటర్ ను సందర్శించి కావలసిన మౌళిక సదుపాయాలు అందజేస్తామని మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్‌కురుమ తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది రాంచందర్, వికాస్, శ్రీనివాస్, లెన్నిశ ప్రేసిల్ల 23వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మహమ్మద్ సాబేర్, శివ, వెంకటేష్, మనోజ్, పవన్ కుమార్, మహమ్మద్ అక్రం, సయ్యద్ అఖిల్, మహమ్మద్ రంజు, సోహెల్, దీప్ దాస్ 23వ వార్డు సభ్యులు, మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల వేతనాల బడ్జెట్ విడుదల చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలంలో ఉపాధి హామీ కార్మికులకు 6వారాలు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం తానం గ్రామంలో పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి.సత్య నారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు 6వారాల నుండి వేతనాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేతనాలు వెంటనేచెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ 6 వారాల వేతనాలు వెంటనే చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులు అర్థాకులతో జీవిస్తున్నారని 6వారాల నుండి వేతనాలు బకాయి పెట్టడం అన్యాయం అన్నారు. ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు మంచినీరు మజ్జిగ వంటివి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పారకి తట్టకి గుంపాంకి డబ్బులు చెల్లించాలని, వేసవి వేతనం కూడా కలిపి 40% అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా 309 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులందరికీ మండలంలో అన్ని గ్రామాల్లోనూ పని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లైవ్ ఆడిట్ పేరుతో ఉపాధి హామీ కార్మికులను వేధింపులకు గురి చేసే విధానం మానుకోవాలని కార్మికుల రక్షణకు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రతి వారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని గని శెట్టి ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాజులరామారంలో వనమహోత్సవం

- పాల్గోన్న మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంపి కమిషనర్ కర్ణన్

**జయభేరి, కుత్బుల్లాపూర్:**



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ కూకట్ పల్లి జోన్ గాజులరామారం సర్కిల్ షిరిడి హిల్స్ కాలనీ లో మొక్కలు నాటి వన మహోత్సవంను మేయర్ గద్వాల విజయలక్ష్మి కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ కు గతంలో గ్రీన్ సిటీ గా ప్రపంచ స్థయిలో అవార్డు పొందిన నేపథ్యంలో అదే స్ఫూర్తి లో గ్రేటర్ లో వన మహోత్సవాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు మేయర్ పేర్కొన్నారు. వాతావరణ మార్పులు ఎదుర్కోవడంలో గాని నగర పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవం కీలక పాత్ర పోషిస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ప్రజలు వినియోగించుకునే మొక్కల పై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అవసరాన్ని బట్టి నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువ మొక్కలు పెంచాలనే సంకల్పం తో ముందుకి పోతున్నట్లు కమీషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్, ఏ సి యు బీడీ సుభద్ర, డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నరు.



## కోహెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**జయభేరి, కోహెడ :**

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కోహెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. రిసెప్షన్ లో ఏ విధంగా దరఖాస్తులు నమోదు చేస్తున్నారు. ఏ విధంగా డిస్పోజల్ చేస్తున్నారు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. బ్లూ కోల్డ్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.
విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తుల పై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఎసిపి సదానందం, హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కోహెడ ఎస్ఐ అభిలాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లకోసం విద్యార్థుల ధర్నా

**జయభేరి, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మేళ్లచెరువు లో గురుకుల పాఠశాత వసతి గృహం విద్యార్థులు రోడ్డు మీద ఆకస్మిక ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా గురుకుల పాఠశాల, కాలేజీలో నీళ్ళు రావడం లేదని ఆందోళన చేపట్టారు. దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, టీచర్లు, అధికారులు సైతం ఏమీ చేయలేక చేతులు ఎత్తేశారని ఆరోపించారు. దీంతో.. కోదాడమేళ్లచెరువు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకుని రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులకు సర్ది చెప్పి హైవేపై నుంచి వారిని పక్కకు తీసుకెళ్లారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేశారు.

**ఆర్ సి బుక్ పోయినది**

నేను కొంతం కిషన్, తండ్రి కొంతం నర్సింలు పేరుగల ఐచర్ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నెంబర్ **టీఎస్36 బి4165 యొక్క ఆర్ సి బుక్, NOC documents** సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, జబ్బాపూర్ గ్రామంలో ఇల్లు మారినప్పుడు పోయినది. దొరికిన వారు ఈ సెల్ నెంబర్ కు 9390016812 తెచ్చి ఇవ్వగలరు.



# అందుకే వారు నచ్చారు!

బెంగళూరు కేంద్రంగా పనిచేసే హోంబలే ఫిల్మ్స్ అనతికాలంలోనే అగ్రగామి నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకుంది. ఈ బ్యానర్‌లో రూపొందిన 'కేజీఎఫ్' 'కాంతార' 'సలార్' చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ పొందాయి. 'సలార్' చిత్రం నుంచి ఈ ప్రొడక్షన్ హౌజ్‌తో అగ్ర హీరో ప్రభాస్‌కు అనుబంధం ఏర్పడింది. ఆయన కథానాయకుడిగా హోంబలే ఫిల్మ్స్ మూడు భారీ ప్రాజెక్ట్‌లు చేపట్టనున్నట్లు గతేడాది ప్రకటన వెలువడింది. ఈ విషయమై ప్రభాస్ తన తాజా ఇంటర్వ్యూలో స్పందించారు. హోంబలే ఫిల్మ్స్‌ను ప్రశంసల్లో ముంచెత్తారు. గొప్ప నాణ్యతతో సినిమాలు తీయడంతో పాటు సృజనాత్మక స్వేచ్ఛకు వారు అత్యంత ప్రాధాన్యతనిస్తారని, అందుకే వారి భాగస్వామ్యంలో ఇక ముందు కూడా పనిచేస్తానని ప్రభాస్ చెప్పారు. "కేజీఎఫ్' షూటింగ్ టైమ్‌లో జరిగిన ఓ సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. సినిమా కోసం వేసిన భారీ సెట్ అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. అప్పటికే బడ్జెట్ పరంగా పరిమితులు ఏర్పడటంతో యూనిట్ సభ్యులందరూ టెన్షన్ పడ్డారు. కానీ నిర్మాత విజయ్ కిరంగదూర్ మాత్రం 'మీరందరూ ప్రశాంతంగా ఉండండి. డబ్బు అసలు సమస్యే కాదు. సినిమా నాణ్యత విషయంలో మాత్రం రాజీపడొద్దు' అంటూ అందరిలో ఉత్సాహాన్ని నింపారు. క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావొద్దనే ఆయన ధోరణి నాకు బాగా నచ్చింది. అందుకే హోంబలే ఫిల్మ్స్‌తో వరుస ప్రాజెక్ట్‌లు అంగీకరించా' అని ప్రభాస్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సంస్థలో ఆయన 'సలార్ 2' చేస్తున్నారు. ఇక హోంబలే ఫిల్మ్స్ 'కాంతార ఛాప్టర్ 1' నిర్మాణంలో బిజీగా ఉంది.

# అన్నా అంటేనే ఉన్నానంటూనే..



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ పీరియాడిక్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించడంతో విజయ్ దేవరకొండ అభిమానులు హిట్ పక్కా అంటూ విశ్వాసంగా ఉన్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రచార కార్యక్రమాల్ని మరింత ముమ్మరం చేశారు. బుధవారం 'అన్నా అంటేనే..' అనే రెండో గీతాన్ని విడుదల చేశారు. దీనిని అనిరుధ్ రవిచందర్ స్వరపరచడంతో పాటు ఆలపించారు. కృష్ణకాంత్ సాహిత్యాన్ని అందించారు. అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తూ హృదయానికి హత్తుకునేలా ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ సోదరులుగా కనిపించారు. 'చిన్నతనమే ఏమైపోయే, నన్ను వదిలే నీదే చేయే, అంత కలలాగే కరిగే, అందమైన గూడే చెదిరే, కష్టమొచ్చినా ఇంకో వైపే..కంటిరెప్పలా కాసే కాపే..కొన్ని గుర్తులేవో మిగిలే, చిన్నిగుండె నాదే పగిలే, అన్నా అంటేనే ఉన్నానంటూనే చిన్నోడి కోసం నిలబడతావే..కలబడతావే..' అంటూ మనసును తాకే భావాలతో ఈ పాట సాగింది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది.

# లిప్‌లాక్‌తో కన్‌ఫామ్ చేసిందిగా..



"ఒక ముద్దు.. ఒక ప్రామిస్.. ఎప్పుడూ.. ఎప్పటికీ కలిసే.. అంటూ తను షేర్ చేసిన ఫొటోకి క్యాప్షన్‌గా జత చేసింది తాన్యా. ఆ ఫొటోలో తాన్యా తన ప్రియుడికి లిప్‌లాక్ ఇస్తూ కనిపిస్తుంది. ఇదే ఫొటోతో పాటు **"SoonToBeMarried"** అనే హ్యాష్‌ట్యాగ్ కూడా పెట్టడం ద్వారా పెళ్లికి సిద్ధమవుతున్నట్టు తెలిపింది. ఈ ప్రకటనతో ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ పలువురు సెలబ్రిటీలు కామెంట్లు చేస్తున్నారు. అయితే కొంతమంది ఫ్యాన్స్ మాత్రం "ఇప్పుడే పెళ్లా?" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తాన్యా మనసు దోచుకున్నవాడు మరెవరో కాదు. కోలీవుడ్‌కి చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ గౌతమ్ జార్జ్. ఇతను శంకర్ తీసిన ఐ, మదిల్ మేల్ కాదల్, అన్నాబెల్లే సేతుపతి వంటి చిత్రాలకు డీఓపీగా పని చేశారు. తమిళ పరిశ్రమలో మంచి క్రియేటివ్ టెక్నీషియన్‌గా పేరొందిన గౌతమ్.. త్వరలోనే తాన్యా మెడలో మూడు ముళ్లు వేయనున్నారు. మొత్తానికి తాన్యా – గౌతమ్ లవ్ స్టోరీ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. త్వరలో వీరి పెళ్లి వేడుక జరుగబోతున్నట్టు తెలుస్తుండగా, ఈ వేడుకని గ్రాండ్‌గానే జరుపుకోవాలని ఈ జంట ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.



# రికార్డులు షేక్ చేసింది..

శాన్వీ మేఘన.. తెలుగులో అడపాదడపా చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది. **1998** సెప్టెంబర్ **12**న హైదరాబాద్‌లో జన్మించిన ఈ ముద్దుగుమ్మ.. **2019**లో సైరా నరసింహారెడ్డి సినిమాతో తన జర్నీ స్టార్ట్ చేసింది. ఆ తర్వాత పిట్ట కథలు, బిలాల్ పూర్ పోలీస్ స్టేషన్ చిత్రాల్లో నటించింది. అలాగే పుష్పక విమానం, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే తెలుగులో ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ విజయాన్ని సాధించాయి. అయినప్పటికీ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ మాత్రం రాలేదు. కానీ తమిళంలో ఆఫర్స్ వచ్చాయి. ఇటీవల తమిళంలో ఆమె నటించిన కుటుంబస్థాన్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో ఆమె పేరు సౌత్ ఇండస్ట్రీలో మారుమోగింది. ఎలాంటి అంచనాలు లేకుండా చిన్న సినిమాగా వచ్చిన ఈ మూవీ ఘన విజయం సాధించడంతో ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వస్తాయని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఈ బ్యూటీకి చేసిన 7 సినిమాలు హిట్టయినప్పటికీ అంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ అమ్మడు. తాజాగా గ్రీన్ కలర్ శారీలో మరింత అందంగా మెరిసిపోతుంది.

# హోంబలే ఫిల్మ్‌స్‌తో మరిన్ని సినిమాలు చేస్తాను..






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన 'సలార్' సినిమా నిర్మాత విజయ్ కిరగందూర్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. హోంబలే ఫిల్మ్‌స్‌తో పని చేయడానికి గల అసలు కారణాన్ని కూడా వెల్లడించారు. విజయ్ తన టీమ్‌తో వ్యవహరించే తీరు, వినమ్రత, మరియు స్నేహపూర్వక స్వభావమే తనను ఆకట్టుకున్నాయని చెప్పారు. విజయ్ తన చిన్ననాటి స్నేహితులతో ఇప్పటికీ దగ్గరగా ఉంటారు. ఎంత ఎదిగినా అదే వినయం కొనసాగిస్తున్నారు. అదే లక్షణం నాతోనూ కలిపింది అని ప్రభాస్ స్పష్టం చేశారు.

సలార్ సినిమాతో మొదలైన మా ప్రయాణం కుటుంబంలా అనిపించింది. హోంబలే టీమ్ ఎంతో కేర్ తీసుకుంటుంది. మనీ కంటే క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తారు. ఇది నా మనసుకు నచ్చిన విషయం అని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజాసాబ్' మరియు 'ఫౌజీ' చిత్రాల షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అనంతరం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నారు. అలాగే, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఓ సినిమా, తదుపరి 'సలార్ 2' మరియు 'కల్కి 2' సినిమాలు ప్లాన్‌లో ఉన్నాయి. ప్రభాస్ హోంబలే ఫిల్మ్‌స్‌తో మరో రెండు సినిమాలు చేసే అవకాశం ఉందని, మొత్తం మూడు సినిమాలు ఇప్పటికే ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. రానున్న రోజులలో మరిన్ని చేస్తానని ఆయన అన్నారు.

`హాలీవుడ్ రిపోర్టర్`తో షార్ట్ గా ఈ విషయాలను పంచుకున్నారు ప్రభాస్. కేజీఎఫ్ సినిమా షూటింగ్ సమయంలో సెట్ మంటల్లో చిక్కుకోవడంతో బడ్జెట్ ఎక్కువైంది ఆ సమయంలో టీమ్ అంతా టెన్షన్‌లో ఉన్నారు. అప్పుడు విజయ్ ఒకే ఒక మాట చెప్పారు. రిలాక్స్ అవ్వండి, డబ్బు గురించి కాదు, ప్రొడక్షన్ గురించి ఆలోచించండి. నాకు క్వాలిటీ ముఖ్యం, మనీ కాదు అంటూ ఆయన చెప్పిన విధానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అతనిలో ఉన్న ఆ లక్షణంతోనే ఆయనతో కలిసి మరిన్ని ప్రాజెక్ట్‌లు చేయడానికి కారణం అవుతుందని ప్రభాస్ స్పష్టం చేశారు. ఒక ప్రొడక్షన్ హౌజ్ గురించి ప్రభాస్ ఇంతలా పొగడడం పట్ల చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం `ది రాజాసాబ్` మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. రొమాంటిక్ కామెడీ హర్రర్ ఫాంటసీగా రూపొందుతున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com